సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 29 అక్టోబర్ 2024 పేజీలు 8




నిబంధనలు అతిక్రమిస్తే

# కఠిన చర్యలు

ఇసుక పాలసీకి విరుద్ధంగా ఎవరు నడుచుకోవద్దు

ఇసుక స్టాక్ పాయింట్‌ను పరిశీలించిన ఏసీపీ రవి కిరణ్

నందిగామ, అక్టోబర్ 28, మేజర్ న్యూస్: ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు నందిగామ మండలంలో గల కంచల ఇసుక స్టాక్ పాయింట్ ను పెండ్యాల ఇసుక ర్యాంపును ఏసీపీ రవికిరణ్ సీఐ వైవి. ఎల్ నాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రవికిరణ్ మాట్లాడుతూ ఎవరైనా ఇసుక పాలసీకి విరుద్ధంగా అక్రమ రవాణా చేసిన, అక్రమంగా ఇసుక నిల్వ ఉంచిన, రాత్రిపూట ఇసుక రవాణా చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ అన్నారు.



యధావిధిగా ఎగువకు ప్రవహిస్తున్న

# ఉప్పునీరు

- నాలుగేళ్లుగా నాలుగువేల ఎకరాలు ముంపుకు గురి
- ఉప్పునీరు పొలాల్లోకి చేరటంతో చనిపోతోన్న నారుమడులు
- కనీస రక్షణ చర్యలు చేపట్టని డ్రైనేజీ శాఖ అధికారులు
- చర్యలు చేపట్టాలని తమ గోడును చెప్పుకుంటున్న రైతాంగం

**కోడూరు, మేజర్ న్యూస్ :** డ్రైనేజీ శాఖాధికారుల పర్యవేక్షణ కరువు కావడంతో కోడూరు మండల దిగు ప్రాంతంలో అవుట్ పాల్స్ స్లూయిస్‌ల వద్ద నుంచి ఉప్పునీరు యధావిధిగా ఎగువకు • 2లో..

ఎలాంటి సమస్య రాకుండా

# ధాన్యం సేకరణ చేపట్టాలి

డీఎస్ఓ వి.పార్వతి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఖరీఫ్ సీజన్ 2024కు సంబంధించి ధాన్యం సేకరణ సజావుగా సాగేందుకు కృషి చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి వి.పార్వతి, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సృజన రెవిన్యూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం మధ్యాహ్నం నగరంలోని స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో వారు 2



# సమిష్టి కృషితోనే అభివృద్ధి

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే కూటమి ప్రభుత్వ పాలన

మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

రూ.38 లక్షలతో గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన కూటమి నేతలు నాయకులు

**నందివాడ,మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తూ, సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ముందుకు సాగుతుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు 2

సహాయం అందని బాధితులకు

# నిత్యావసర సరుకులు

జనసేన పార్టీ ఆధ్వర్యంలో

300 కుటుంబాలకు సాయం



**విజయవాడ మేజర్ న్యూస్ :** పున్నమి ఘాట్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల వరదల కారణంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సహాయం పొందనటువంటి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 38 వ డివిజన్ కు చెందిన 300 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ మిగతా 2లో...



అర్జీలను సకాలంలో

# పరిష్కరించాలి

కృష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందే అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కే ఆర్ ఆర్ సి ఎస్డిసి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతిలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)



### ఎలాంటి సమస్య రాకుండా

## ధాన్యం సేకరణ చేపట్టాలి

డిప్యూటీ తహసిల్దార్లు, వీఆర్వోలకు జిల్లాలో ధాన్యం సేకరణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ క్రమంలో వారు ధాన్యం సేకరణ ప్రక్రియలో ప్యాడీ ప్రొక్యూర్మెంట్ మొబైల్ యాప్ ఉపయోగించే తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా డీఎస్ఓ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో కస్టోడియన్ అధికారులుగా వీఆర్వోలు, వాహన కదలిక పర్యవేక్షణ అధికారిగా (వెహికల్ మూవ్మెంట్ మానిటరింగ్ ఆఫీసర్) డిప్యూటీ తహసిల్దార్లు వ్యవహరిస్తారని, వీరు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రెండు షిఫ్టుల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ధాన్యం రైతు నుంచి సేకరించే క్రమంలో రైతు సేవ కేంద్రం నుంచి కేటాయించిన మిల్లుకు ధాన్యం చేరేవరకు ఇరువురు సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను పూర్తి చేస్తారన్నారు. ధాన్యం ఎంత సేకరించారు, ధాన్యం రకం, తేమ శాతం, వాహనంలో ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ సమయాలు, మిల్లు పేరు తదితర వివరాలు నమోదు చేసేందుకు తప్పనిసరిగా రిజిస్టర్ ను నిర్వహించాలని సూచించారు. ధాన్యం సాధారణ రకం ఒక క్వింటాలకు రూ.2,300, ఏ గ్రేడ్ ధాన్యం రకం ఒక క్వింటాలకు రూ.2,320 ప్రభుత్వం మద్దతు ధర కల్పించిందన్నారు. ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతుకు అండగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారులు, డిప్యూటీ తహసిల్దార్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## సహాయం అందని బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



అధ్యక్షులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాటాడుతూ ఇటీవల వరదల కారణంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సహాయం పొందనటువంటి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 38 వ డివిజన్ కు చెందిన 300 కుటుంబాలు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ని కలిసి తమ సమస్యను తెలియజేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడగా ప్రభుత్వ నిబంధనలకు మేర సహాయం చేయలేదని తెలిపారు. ఈ కారణముగా జనసేన పార్టీ తరుపున సహయం చేయటకు పిలుపునివ్వగా జనసేన రాష్ట్ర



కార్యదర్శి మండలి రాజేష్ ఆధ్వర్యంలో దాత పెడన జనసేన ఇంచార్జ్ దాసరి సత్యనారాయణ సహకారంతో జనసేన పార్టీ తరపున ఒక్కో కుటుంబానికి రూ.1200 విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ బాడిత శంకర్, ఎస్ఎన్.మూర్తి,విజయవాడ నగర జనసేన నాయకులు లింగం శివ ప్రసాద్, తమ్మిన లీలా, విజయలక్ష్మి, గన్నవరం నియోజకవర్గం జనసేన నాయకులు గరికిపాటి శివ పాల్గొన్నారు.



# యధావిధిగా ఎగువకు ప్రవహిస్తున్న ఉప్పునీరు



(మొదటిపేజీ తరువాయి)

ప్రవహిస్తుంది. ఖరీఫ్ సీజన్ మొదలవుతున్న సమయంలో పాలకాయతిప్ప అవుట్ పాల్స్ స్లూయిస్ వద్ద తాత్కాలిక చర్యల్లో భాగంగా అవుట్ పాల్స్ గేట్లు లేని ప్రదేశంలో ఇసుక మూటలు వేసి ఉప్పునీరు ఎగువకు రాకుండా చర్యలు చేపట్టారు. వాటిని ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలకు, వ్యవసాయ క్షేత్రాలలోని వర్షపు నీరు సముద్రంలోకి వెళ్లేందుకు అడ్డుపడుతున్నాయని స్థానిక రైతులు తొలగించగా మరల వాటిని పునరుద్ధరించేందుకు గాని అసలు అక్కడ ఏమి జరుగుతుందో పర్యవేక్షించేందుకు కూడా అధికారులు వెళ్లకపోవడం గమనార్హం? ఉప్పునీరు ఎగువకు రావటం కారణంగా సుమారు గత నాలుగు సంవత్సరాలుగా నాలుగు వేల ఎకరాలు ముంపుకు గురవుతున్నాయని, నాట్లు వేసే పరిస్థితి కూడా ఉండ టం లేదని, వేసిన నాట్లు మునిగిపోతున్నాయని తెలిసినప్పటికీ సంబంధిత డ్రైనేజీ శాఖ అధికారులు కనీస రక్షణ చర్యలు చేపట్టకపోవడం పై రైతులు తీవ్ర సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అవుట్ పాల్స్ స్లూయిస్ గేట్లు ఏర్పాటు చేయటం వంటిది భారీ ప్రాజెక్టు అని, వాటి నిర్మాణ విషయంలో ఏళ్ల తరబడి కాల యాపన చేస్తున్న అధికారులకు కనీసం ఇసుక మూటలు వేయటం కూడా ఎంత వ్యవధి కావాలని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు నారుమడులు పోసామని, రెండవసారి నారుమడి కూడా పోసి 50 రోజులు దాటుతున్నాయని, ఉప్పునీరు పొలాలలోకి చేరుట కారణంగా నారుమడులు చనిపోతున్నాయని, ఇంకా అధికారులు ఎప్పుడు కనీస రక్షణ చర్యలు చేపడతారని ప్రశ్నిస్తున్నారు..? ఇప్పటికైనా డ్రైనేజీ శాఖ అధికారులు స్పందించి తగు రక్షణ చర్యలు చేపట్టాలని కోరుచున్నారు.

# సమిష్టి కృషితోనే అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. మండలంలో నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమంలో కూటమి నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మండలంలోని అరిపిరాల, రామాపురం,వెంకట రామాపురం,వెన్ననపూడి గ్రామాల్లో సోమవారం నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ నాయకులకు గ్రామ గ్రామాన ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా రూ.38 లక్షల నిధులతో గ్రామాల్లో నిర్మించనున్న సిసి రోడ్లకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, కూటమినేతలు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన కార్యమంలో నిర్వహించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో మాజీ ఎమ్మెల్యే రావి.. కూటమి నాయకులు మాట్లాడాతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం కష్టపడుతున్నారని కూటమి నాయకులు పేర్కొ న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గుడి వాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిష్కృ తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే రాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో ఎమ్మెల్యే రాము నాయకత్వంలో గుడివాడలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని నాయకులు పేర్కొన్నారు. సమిష్టి కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని గుడివాడ అభివృద్ధికి తాము చేస్తున్న కృషిలో ప్రజలు కూడా భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి, కూటమి నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,తమ్మలపల్లి సర్పంచ్ రాధాకృష్ణ,, చేకూరు జగన్ మోహన్ రావు, ముల్లపూడి రమేష్, మద్దాలి ఇస్సాకు, యార్లగడ్డ రవి... అరిపిరాల గ్రామ టిడిపి నాయకులు చింత కమలయ్య, రామకూరు సాల్మన్ రాజ్, రాజేష్, గంగాధర్ రావు, విశ్వేశ్వరరావు...రామాపురం తెలుగు దేశం పార్టీ నాయకులు.. అందుగుల ఏసు పాదం, మేడేపల్లి ప్రసాద్, కర్రా ఇస్రేల్, వీర్ల స్వామి, మేడేపల్లి యోబు...వెంకట రామాపురం నాయకులు కాకారాల సురేష్ సర్పంచ్, శివ లక్షణ, లక్ష్మణరావు, అందుగుల యోకాబు. వెన్ననపూడి నాయకులు కోనేరు వెంకన్న,సర్పంచ్ బాబి, పొట్టూరు స్వామి, సూరపనేని సురేష్, మండల టిడిపి పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కలెక్టరేట్ లో మొత్తం 128 అర్జీలను జిల్లా యంత్రాంగం స్వీకరించింది. అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్ర రైతు సంఘం కృష్ణా జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ గుడివాడ- బంటుమిల్లి ప్రాంతాలకు వెళ్లే బస్సులు తగ్గించకుండా, ఆలస్యం లేకుండా ప్రయాణికులకు ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, మహిళలకు అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని కోరుతూ అర్జీ అందజేశారు. అంతేకాకుండా బంటుమిల్లి నుండి గుడివాడకు వెళ్లే బస్సు గుడివాడ బైపాస్ మార్గం నుండి కరెంటు ఆఫీసు ఎదురుగా గుడివాడ సెంటర్లో నెహ్రూ సెంటర్ మీదుగా రైతుబజారు, బస్టాండుకు రావడానికి దాదాపు 15 నుంచి 20 నిమిషాలు సమయం అదనంగా తీసుకుంటుందని నేరుగా ప్రధాన రహదారి మీద రైతు బజార్ మీదుగా బస్టాండుకు వెళ్లడం వలన ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు కొంత సమయం తగ్గుతుందని, గుడివాడ డిపో ప్రాంగణంలో వాష్ రూమ్లు పరిస్థితి తీవ్ర అపరిశుభ్రంగా అనారోగ్యకరంగా ఉన్నాయని వాటిని పరిశుభ్రంగా అన్నివేళలా ఉండేటట్లు చూడాలని అందులో కోరారు. ఘంటసాల సర్పంచు బి వెంకటేశ్వరమ్మ, గ్రామస్తులు ధామ నాంచారమ్మ, మునగాల సూర్యకుమారి, ఎం సురేష్, టి మాలతి తదితరులు తమ గ్రామంలో మల్లంపల్లి వెళ్ళు మార్గంలో పాత సంత బజారులో నివాసం ఉంటున్న పాత లంక సుబ్బమ్మ అనే మహిళ నివాసం ఉంటున్న ఇంటిని మద్యం షాపుగా ఏర్పాటు చేశారని, సమీపంలో రామాలయం, కమ్యూనిటీ హాలు, అంబేద్కర్ విగ్రహము, ఆర్.ఎం.పి హాస్పిటల్,రేషన్ షాపు, అంగన్వాడీ కేంద్రం ఉన్నాయన్నారు. ఇక్కడ 300 చేనేత కుటుంబాలు, చేనేత కూలి పని చేసుకునేవారు ఉన్నామని, మద్యం షాపును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అక్కడినుండి ఊరు శివారు ప్రాంతానికి మార్చాలని కోరుతూ అర్జీ అందజేశారు. బందరు మండలం ఎస్.ఎన్.గొల్లపాలెం గ్రామానికి చెందిన పెనుబోతు నాగ శివరాం, ఏ.రాజ్యలక్ష్మి, కే భారతి పి. శివకుమారి తదితరులు తమ గ్రామంలో బోరు నీటిలో ఉప్పు శాతం ఎక్కువగా ఉందని తాగడానికి యోగ్యంగా లేక తీవ్రమైన తాగునీటి కొరతతో. మంచినీటి కోసం చాలా అవస్థలు పడుతున్నామని, విద్యుత్ సరఫరా కూడా లేక చాలా ఇబ్బంది పడుతున్నామని రెండేళ్లుగా గ్రామ సచివాలయంలో అడుగుతున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని ఇకనైనా తమకు మంచినీటి కుళాయి కనెక్షన్, విద్యుత్ సరఫరా సదుపాయాలు కల్పించవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ అర్జీ అందజేశారు. ఉంగుటూరు మండలం ముక్కపాడు గ్రామానికి చెందిన రామిరెడ్డి బాలకృష్ణ తమ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ అవకతవకలకు పాల్పడ్డారని ఫిర్యాదు చేయగా విచారణ జరిపి విచారణలో నిజమని తేలిందని, అతనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు అందజేశారు. అంతకుముందు సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రస్తుతం 108 అర్జీలు సి ఎం ఓ నుండి వచ్చాయని అవన్నీ నిర్ణీత గడులోగానే ఉన్నాయని, అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అలాగే మొత్తం 811 అర్జీలు అందాయని అందులో 51% రెవెన్యూ శాఖకు చెందినవి ఉన్నాయని, మిగిలినవి పోలీసు, జలవనరుల శాఖ తదితర శాఖలకు చెందినవి ఉన్నాయన్నారు. అన్నింటిని చివరి తేదీ వరకు ఆగకుండా ముందుగానే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలన్నారు. అర్జీదారునికి అర్థమయ్యే రీతిలో సమాధానాన్ని రిజిస్టర్ పోస్ట్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా గాని పంపాల్సి ఉందన్నారు. కోర్టు కేసులో పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. జనవరిలో శాఖ సంబంధించి జల వనరుల శాఖకు సంబంధించి 16 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నాయని, 7 రెవెన్యూ శాఖకు సంబంధించినవి ఉన్నాయని వాటికి వెంటనే వకాలత్ దాఖలు చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 28వ తేదీ సోమవారం నుండి నవంబర్ 3 వ తేదీ వరకు విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా అవినీతిని అరికట్టేందుకు అందరం తమ వంతు కృషి చేస్తామని సంయుక్త కలెక్టర్ జిల్లా అధికారులు అందరీ చేత ప్రతిజ్ఞ చేయించారు. డీఆర్ఓ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సంబంధించి పి ఐ ఓ, ఏపీఐఓ, మొదటి అప్పిలేట్ అథారిటీ వారి పేర్లతో నివేదికను ఇంకా 26 ప్రభుత్వ శాఖలు పంపాల్సి ఉందని వారు వెంటనే ఆ వివరాలు అందజేయాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలోని బ్యాంకు ఖాతాల వివరాలను వెంటనే అందజేయాలని సూచించారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు దుప్పట్లు చాపలు లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా జిల్లా అధికారులు అందరూ కలిసి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందిస్తే వారికి వచ్చే వారంలోగా దుప్పట్లు, చాపలు సమకూర్చే ఏర్పాటు చేస్తామని చెప్పగా అందుకు జిల్లా అధికారులందరూ ఏకగ్రీవంగా అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా వీడి శివప్రసాద్, జిల్లా గృహ నిర్మాణ అధికారి వెంకట్రావు, డిసిహెచ్ఎస్ డా.శ్రావణ్ కుమార్, జడ్పిసిఈఓ కే కన్నమ నాయుడు, మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్, పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, డిఎస్ఓ పార్వతి, పౌర సరఫరాల సంస్థ డీఎం సృజన, డి ఎంహెచ్వో డాక్టర్ గీతా బాయి, ఉద్యాన అధికారి జ్యోతి, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి.పద్మావతి,పంచాయతీ రాజ్ ఎస్ ఈ ఎస్ రమణ రావు, సర్వే భూ రికార్డుల ఏడి జోషిలా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణాడెల్టా పరిరక్షణకు జస్టిస్ అంబటి లక్ష్మణరావు సహకారం మరువలేనిది



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణా డెల్టా పరిరక్షణకు జస్టిస్ అంబటి లక్ష్మణరావు సహకారం మరువలేనిదని ప్రముఖ సాగునీటి రంగ నిపుణులు అక్కినేని భవానీప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో అలహాబాద్ హైకోర్టు మాజీ ప్రధాని ప్రధాన న్యాయమూర్తి స్వర్గీయ జస్టిస్ అంబటి లక్ష్మణరావు సంతాప సభ నిర్వహించారు. శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భవానీప్రసాద్ మాట్లాడుతూ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును ఎదుర్కొనేందుకు తాము రూపొందించిన నివేదికను న్యాయ పరంగా పటిష్టంగా తీర్చిదిద్దటంలో లక్ష్మణరావు పాత్ర మరువలేనిదన్నారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తిగా పదవీవిరమణ అనంతరం రైతాంగ సంక్షేమానికి, సమాజంలో చెడు ధోరణులు పార ద్రోలెందుకు లక్ష్మణరావు కృషి చేశారన్నారు. కృష్ణా డెల్టా సంక్షోభం ఏర్పడినప్పుడు అక్కినేని భవాని ప్రసాదుతో కలిసి తాను చేపట్టిన కార్యక్రమాలకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. నియోజకవర్గంలోని మర్రి పాలెం, విశ్వనాథ పల్లి గ్రామాల్లో పర్యటించి ఉద్యమానికి ఊత మిచ్చారన్నారు. 2011లో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని నష్టం కలిగించే దశలో తాను, భవానీప్రసాద్ ఎంతగానో మదనపడి పరిష్కారం కోసం న్యాయ కోవిదులు అంబటి లక్ష్మణరావు సలహా కోరినట్లు తెలిపారు. ఆయన సూచన మేరకు విజయవాడలో విశ్రాంత ఇంజినీర్ల తో విస్తృత చర్చా గోష్టి నిర్వహించి తద్వారా రూపొందించిన నివేదికకు అంబటి లక్ష్మణరావు న్యాయపరంగా పటిష్టత చేకూర్చారన్నారు. ఆ నివేదికను లక్ష్మణరావు సారధ్యంలో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డికి సమర్పించగా ఆయన తమతో సుదీర్ఘంగా చర్చించి ఆ ప్రతిపాదనలు ఆమోదించి సుప్రీంకోర్టుకు వెళ్లి ట్రిబ్యునల్ తీర్పుపై స్టే తెచ్చారన్నారు. ఫలితంగా నేటివరకు ఆ తీర్పు అమలులోకి రాలేదన్నారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు అమలు అయితే రాష్ట్రానికి కలిగే అనర్థాలను ఎదుర్కొనేందుకు తాము చేసిన కృషికి అంబటి లక్ష్మణరావు అందించిన సహకారం మరువలేని దన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మత్తి శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ కోడూరు మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, జనసేన పార్టీ అవనిగడ్డ పట్టణ అధ్యక్షులు రాజనాల వీరబాబు, కూటమి నాయకులు బండే రాఘవ, కొట్టె విజయ్, మండలి రామ్మోహనరావు, బచ్చు రఘునాథ్, లింగం బసవ శంకరరావు, కమ్మిలి సుబ్రహ్మణ్యం, యలవర్తి ఆది, మెగావత్ గోపీ, భోగిరెడ్డి బుజ్జిబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలాల్లో పర్యటించిన ఇరిగేషన్ శాఖ అధికారులు

**కోడూరు మండలంలో..**



**కోడూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచన మేరకు ఇరిగేషన్ శాఖ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ అధికారులు సోమవారం కోడూరు మండలంలో పర్యటించారు. దివి ఎడమ వరద కరకట్ట పరిధిలో ఉన్న ఔట్ ఫాల్ స్లూయిజులను పరిశీలించారు. విశ్వనాథపల్లి, పిట్టల్లంక, లింగన్నకోడు, కోడూరు డ్రైనేజీలపై ఉన్న ఔట్ ఫాల్ స్లూయిజుల ప్రస్తుత పనితీరు, సామర్థ్యం పరిశీలించారు. ఔట్ ఫాల్ స్లూయిజు కట్టడాల పటిష్టత, షటర్ల పనితీరు పరిశీలించారు. ఔట్ ఫాల్ స్లూయిజులు పునర్ నిర్మాణాలు చేయాల్సిన ఆవశ్యకతపై ఉన్నత అధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఈఈ ఎం.ఎస్.వి వేణుగోపాలరావు, డీఈఈ ఎం.నాగలక్ష్మి, ఏఈ కే.నిహారిక, ఇరిగేషన్ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఏఈ విజయ్ కుమార్ పాల్గొన్నారు.



**మోపిదేవి మండలంలో..**



**కోడూరు, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచన మేరకు ఇరిగేషన్ శాఖ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ అధికారులు సోమవారం మోపిదేవి మండలంలో పర్యటించారు. మోపిదేవి మండల పరిధిలో ఉన్న ఔట్ ఫాల్ స్లూయిజులను పరిశీలించారు. మోపిదేవి మండలం ఉత్తర చిరువోలులంక, పెదకళ్ళేపల్లి పరిధిలో ఉత్తర చిరువోలులంక -1,-2, అయోధ్య, మంగలివానిసింకు ఔట్ ఫాల్ స్లూయిజులు పరిశీలించారు. ఔట్ ఫాల్ స్లూయిజుల ప్రస్తుత పని తీరు, సామర్థ్యం పరిశీలించారు. ఔట్ ఫాల్ స్లూయిజు కట్టడాల పటిష్టత, షటర్ల పనితీరు పరిశీలించారు. ఔట్ ఫాల్ స్లూయిజులు పునర్ నిర్మాణాలు చేయాల్సిన ఆవశ్యకతపై ఉన్నత అధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఈఈ ఎం.ఎస్.వి వేణుగోపాలరావు, డీఈఈ ఎం.నాగలక్ష్మి, ఏఈ కే.నిహారిక, ఇరిగేషన్ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# మచిలీపట్నం హౌసింగ్ బోర్డ్ కాలనీలో టీడీపీ సభ్యత్వ నమోదు

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** సోమవారం 2 వ రోజు మచిలీపట్నం హౌసింగ్ బోర్డ్ కాలనీలో వంద రూపాయలతో సభ్యత్వం నమోదు కార్యక్రమంను మచిలీపట్నం నియోజవర్గ పరిశీలకులు రాష్ట్ర పార్టీ కార్యనిర్వా కార్యదర్శి లుక్కు సాయిరాం గౌడ్, తెలుగు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ హసీన్ బేగ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంద రూపాయలతో సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యకర్తలకు గతంలో ఉన్న రెండు లక్షల బీమాను ఐదు లక్షలకు పెంచారన్నారు. సభ్యత నమోదు చేసుకున్న కార్యకర్తకు బీమా తో పాటు వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్య, ఉపాధి సహాయం కూడా పొందవచ్చన్నారు. పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చన్నారు. పార్టీ సభ్యత్వం పొందిన వ్యక్తి మరణిస్తే మట్టి ఖర్చులకు తక్షణ సాయం కింద పదివేల రూపాయలు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు ప్రెసిడెంట్ నరహరశెట్టి జగన్మోహన్ రావు, సాతులూరి నాంచారయ్య, చిల్లిమంత ప్రవీణ్,వాడపల్లి రమేష్, మహమ్మద్ సిరాజ్ ఉద్దీన్,అమీన్,ప్రకాష్, అనిత,కాగిత బ్రహ్మాజీ, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## పులిగడ్డలో జనసేన నేతలను పరామర్శించిన ఎమ్మెల్యే

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ గ్రామ ప్రముఖులు, జనసేన పార్టీ నాయకులు మండలి సుధీర్ తండ్రి మండలి నాగ మల్లికార్జున రావు మృతి చెందగా సోమవారం వారి చిత్రపటానికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. ఇదే గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు గుంటూరు వినయ్ బాబాయి గుంటూరు రాము ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు మత్తి శ్రీనివాసరావు, మండలి శేషు, మండలి రామ్మోహనరావు, మండలి శివప్రసాద్, నాగిడి రాంబాబు, యలవర్తి ఆది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రేపే మాస శివరాత్రి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రాచీన శివాలయంగా పేరొందిన ఈ రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామి ఆలయంలో ఈనెల 30వ తేదీ బుధవారం మాస శివరాత్రి పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నదాన కమిటీ సభ్యులు చెప్పారు. మాస శివరాత్రి పురస్కరించుకుని ఉదయం స్వామివారికి విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరిస్తారు. అనంతరం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ జరుగుతుందని భక్తులు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని అన్నదాన కమిటీ కోరారు

## గీతా మందిరం అభివృద్ధి కమిటీ సభ్యుడు భోగాది మృతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక గీతా మందిరం అభివృద్ధి కమిటీ సభ్యులు భోగాది రాము (49) సోమవారం కన్నుమూశారు. ఆయన కొన్ని రోజులుగా స్వల్ప అస్వస్థతతో గుంటూరులోని కాంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం ఒంటిగంటకు మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె, తండ్రి ఉన్నారు. గీతా మందిరం అభివృద్ధి పనులలో ఆయన ప్రధాన భూమిక పోషించారు. ఇటీవల జరిగిన గీతా మందిరం విమాన నిర్మాణం, ధ్వజస్తంభం ఏర్పాటు పనులు సమర్థవంతంగా నిర్వహించి భక్తుల ప్రశంసలు పొందారు. ఆయన మృతికి మందిరం కమిటీ సభ్యులతో పాటు పలువురు అభిమానులు సంతాపం ప్రకటించారు.మంగళవారం ఉదయం అవనిగడ్డ లో అంత్యక్రియలు జరుగుతాయని బంధువులు తెలిపారు.

## ఎన్.ఎస్.పి కాల్వలపై గండ్లు పూడ్చివేతకు యుద్ధప్రాతిపదికన చర్యలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ (ఎన్.ఎస్.పి) కాల్వలపై ఇటీవల అకాల వరదల ధాటికి పడిన గండ్లు పూడ్చివేతకు యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సంబంధిత అధికారులను ఆదేశించారు.మైలవరం పట్టణంలోని శాసనసభ్యులు వారి కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఎన్.ఎస్.పి అధికారులతో సోమవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ కొండపల్లి మేజర్, జక్కంపూడి మేజర్, చెవుటూరు మేజర్, వెల్వడం మేజర్, జమలాపురం మేజర్, రంగాపురం మేజర్, నూజివీడు, మైలవరం బ్రాంచ్ కాల్వలకు ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదలకు పలుచోట్ల గండ్లు పడ్డాయన్నారు. దాని కారణంగా ఆయకట్టుకు సాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు. గండ్లు పూడ్చివేతతో ఎన్.ఎస్.పి జలాలు సవ్యంగా సరఫరా అయ్యేవిధంగా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నవంబర్ 15 నుంచి సాగర్ జలాలు విడుదల చేయనున్న దృష్ట్యా ఎటువంటి ఆటంకాలు లేకుండా కాల్వలకు మరమ్మత్తులు చేపట్టి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో సాగునీరు సరఫరా చేసిచెరువులను నింపాలన్నారు.రైతులతో సమన్వయం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్.ఎస్.పి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తదితర అధికారులు, స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టపాసులు కాల్చే తప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### ఎల్విపిఇఐ నేత్ర వైద్యులు డాక్టర్ సుశాంక్ బలేరావు



**విజయవాడ మేజర్ న్యూస్ :** దీపావళి సందర్భంగా టపాసులు, ఇతర మందు గుండు సామాగ్రి కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్విపిఇఐ కన్సల్టెంట్ ఆఫ్తల్మాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ సుశాంక్ బలేరావు సూచించారు. ఈ మేరకు విజయవాడ డాక్టర్ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం లోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) లో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడుతూ కంటికి గాయమయితే చేయవలసినవి, చేయకూడనివి వివరించారు. టపాసులు కాల్చేటప్పుడు కంటికి గాయం అయితే వెంటనే వైద్య సహాయం పొందాలన్నారు. కంటిని మృదువుగా కడగాలని, కంటికి రక్షణ కల్పించాలని, కన్ను నలపకూడదన్నారు. గృహ వైద్యాలు ఉపయోగించకూడదు అన్నారు. కంటి లోపలి తునకలను తొలగించవద్దన్నారు. గాయానికి నూనె ఇతర క్రీములు పూయకూడదన్నారు. టపాకాయలు వెలిగించే సమయంలో కేవలం మందంగా ఉన్న నూలు దుస్తులు ధరించాలని, అన్ని దుస్తులనూ బిగుతుగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో విజయవాడ ఎల్విపిఇఐ హెల్ప్‌లైన్ నంబర్ : 0866-6712009 / 7095152576 లో సంప్రదించాల్సిందిగా కోరారు.

## ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ విధానం అమలు పరచాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ విధానాన్ని అమలుచేసి పారదర్శకంగా వ్యవహరించాలని రెక్టార్ కు బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ యూనివర్సిటీ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ విధానం అమలు పరచడం లేదని ఆరోపించారు. దీనివల్ల బీ.సీ లకు అన్యాయం జరుగుతొందని ఆవేదన చెందారు.బీ.సీలకు నూటికి 25 శాతం తో పాటు జనరల్ కోటా లో మరి కొన్ని ఉద్యోగాలు రోస్టర్ విధానాన్ని అమలు పరచడం ద్వారా ఇవ్వాలన్నారు. కానీ యూనివర్సిటీలో 110 నాన్ టీచింగ్ ఒప్పంద, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు గాను 16 మంది బీ.సీలు మాత్రమే ఉండటం చట్టబద్ధంగా బి. సి లకు రావాల్సిన రిజర్వేషన్లను తుంగలో తొక్కడమే అన్నారు. రోస్టర్ విధానం ద్వారా విశ్వవిద్యాలయంలో నియామకాలు చేపట్టి బి.సి.లకు న్యాయం జరిగేలా చేయాలని రెక్టార్‌ను సుబ్రమణ్యం కోరారు. నియామకాల్లో జరిగిన, జరుగుతున్న అవకతవకలను సరిచేయాలనీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కోమటి శ్రీను, జన్ను గోవిందు, దనికొండ చిన్ని, నిక్కు రాధా కృష్ణ, బబ్బు,మోకా నరసింహ, నారేపాలెం నాని,ఎం. పవన్, తదితర బి. సి నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో మెనూ కచ్చితంగా అమలు చేయాలి




**బంటుమిల్లి మేజర్ న్యూస్:** మధ్యాహ్న భోజనంలో మెనూ కచ్చితంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల కోసం అందిస్తున్న పోషకాలు కూడిన పోర్టిఫైడ్ రైస్ మధ్యాహ్న భోజనంలో ప్రతి విద్యార్థికి అందేలా చూడాలని మండలంలోని పెద్దతుమ్మిడి జిల్లా పరిషత్ హై స్కూల్ అధ్యాపకులకు, మిడ్డే మిల్స్ నిర్వాహకులకు, స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మన్ కు బంటుమిల్లి ఎంపీపీ వేలివెల చినబాబు తెలిపారు. సోమవారం పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన వేలివెల మధ్యాహ్న భోజనం రుచికరమైన విధానంలో వండాలి అని 9వ తరగతి పిల్లలు భోజనం బాగోక ఈళ్ళ దగ్గరి నుంచి లంచ్ క్యారేజి లు తీసుకురావడం పై మిడ్డీ మిల్స్ నిర్వాహకులపై చినబాబు మండి పడ్డారు. ప్రతి రోజు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ భోజనం రుచి చూసి బావుంటేనే విద్యార్థులకు వడ్డించేలా చర్యలు తీసుకోవాలి అని వేలివెల చినబాబు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎంపీపీ చినబాబు మధ్యాహ్న భోజనం చేశారు.

# ఎయిమ్స్‌కు సిటీ బస్సుసౌకర్యం పునఃరుద్ధరణ

### ఎమ్మెల్యే బొండా, అధికారులకు ధన్యవాదాలు

### మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీ తులసి



**విజయవాడ మేజర్ న్యూస్ :** దావు బుచ్చయ్య కాలనీ నుండి మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ కు సిటీ బస్సుసౌకర్యం పునరుద్ధరణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యునికి, ఆర్టీసీ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీ తులసి తెలిపారు. సోమవారం నగరంలోని దావు బుచ్చయ్య కాలనీ నుండి మధురానగర్ మీదుగా భానునగర్, గులాబీ తోట జంక్షన్, సాంబమూర్తి రోడ్డు గుండా మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్,ఎన్ఆర్ఐ హాస్పిటల్ వరకు పేద, మధ్యతరగతి ప్రజల కోసం 4 సంవత్సరాల తర్వాత సిటీ బస్సు సౌకర్యం పునరుద్ధరించారు. గతంలో 2020 మార్చి 15 నుంచి విజయవాడ నగరం నుండి మంగళగిరిలోని ఎయిమ్స్ హాస్పిటల్కు సిటీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారని, ఆ తరువాత మధురానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి కింద రహదారి పనులు ఆలస్యం అయిన సందర్భంగా సిటీ బస్సు రాకపోకలకు ఇబ్బంది కలిగి, మధురానగర్ చుట్టూ ప్రక్కల ప్రజలు, మధురానగర్ రైల్వే స్టేషన్‌లో దిగిన పలువురు అనారోగ్య పరులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఇటీవల రైల్వే అండర్ బ్రిడ్జి పనులు పూర్తయ్యాక డా.బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు ప్రజా వేదికలో, గతంలో ఉన్న బస్సు రూటు మార్చి పేద మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్న ప్రాంతం నుంచి ఎయిమ్స్ హాస్పిటల్‌కు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయవలసినదిగా వినతి పత్రం సమర్పించామన్నారు. తిరిగి ఈ సిటీ బస్సు సౌకర్యం నేటి ఉదయం 07:30 గం.కు ప్రారంభమైందన్నారు. సిటీ బస్సు సౌకర్యం తిరిగి ఏర్పాటు కావడానికి కారకులైన స్థానిక శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, డా. బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు వసంతకుమార్ సొసైటీ సభ్యులకు, రాష్ట్ర ఆర్టీసీ అధికారులకు, జిల్లా కలెక్టర్కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ గవర్నర్ పేట్ డిపో ట్రాఫిక్ మేనేజర్ బసవయ్య,కొండాయగుంట రాము, గుర్రం ఏడుకొండలు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు నెక్కంటి ప్రసాద్, సింగం వెంకన్న అమ్మనేని కృష్ణ ప్రసాద్, ఎం చెన్నారెడ్డి, బోడ్ అంజనేయ రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తనని గర్వంగా చెప్పండి

### ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**గంపలగూడెం, అక్టోబర్ 28, మేజర్ న్యూస్:** టీడీపీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తనని గర్వంగా చెప్పాలని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పార్టీ కేడర్ కు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక పండుగలాగా జరగాలని కోరారు. ప్రతి ఒక్కరూ రూ.100తో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకొని, రూ. 5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్యా, ఉద్యోగ, వైద్య సహాయం పొందాలని కోరారు. దేశ చరిత్రలో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని విధంగా తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. తెలుగుదేశం సభ్యత్వం తీసుకొని సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న మన నందమూరి తారక రామారావు చూపిన బాటలో నడుస్తూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సంపూర్ణ మద్దతు తెలపాలని కొలికపూడి కోరారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని ఇప్పుడు మీ మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ నుంచి వాట్సాప్ ద్వారా అయితే bit.ly/4eK2Lj5 లింక్‌ను, టెలిగ్రామ్ ద్వారా అయితే t.me/MyTDP_bot లింక్ ను, లేదా https://telugudesam.org/membership-202... వెబ్ సైట్ లింక్ ద్వారా ఆన్ లైన్లోనే తీసుకోవచ్చునని, అదే ఆన్ లైన్ లింక్ ద్వారా పాత సభ్యత్వాన్ని కూడా రెన్యువల్ చేసుకోవచ్చునని ఎమ్మెల్యే తెలియజేశారు.

# మొదటి అవుట్లెట్ను ప్రారంభించిన ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్





**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో 4 బ్యాంకింగ్ అవుట్లెట్లను బ్యాంక్ కలిగి ఉంది, దేశవ్యాప్తంగా 972 బ్యాంకింగ్ అవుట్లెట్లను కలిగి ఉంది. తిరుపతి, ఆంధ్రప్రదేశ్, 28 అక్టోబర్, 2024– ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఉత్కర్ష్ ఎస్ఎఫ్బిఎల్), సోమవారం ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో తమ కొత్త బ్యాంకింగ్ అవుట్లెట్ ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ఈ ప్రారంభంతో, స్థానిక కమ్యూనిటీలకు బ్యాంకింగ్ సేవలను మరింతగా అందుబాటులోకి తెచ్చేలా బ్యాంక్ రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరించటం కొనసాగిస్తోంది. ఈ విస్తరణ గురించి ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఎండి, సీఈఓ గోవింద్ సింగ్ మాట్లాడుతూ, "తిరుపతిలో మా బ్యాంకింగ్ నెట్వర్క్ ను విస్తరించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. రాష్ట్రంలో మా కార్యకలాపాలను విస్తరించే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు, ఈ బ్యాంకింగ్ అవుట్లెట్ ప్రారంభోత్సవం, స్థానిక కమ్యూనిటీలకు బ్యాంకింగ్ సేవలను పొందడంలో మాత్రమే కాకుండా, స్థానిక కమ్యూనిటీలలో ఆర్థిక అభివృద్ధి, ఆర్థిక చేరిక, సాధికారతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది" అని అన్నారు. పొదుపు, కరెంట్ ఖాతాలు, ఫిక్స్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్‌లు సహా విభిన్నమైన ఆర్థిక ఉత్పత్తులు, సేవల శ్రేణిని తమ కస్టమర్లకు అందించే స్థితిలో బ్యాంక్ ఉంది, తన కస్టమర్ల ఆకాంక్షలను తీర్చడానికి, గృహ రుణాలు, వ్యాపార రుణాలు, ఆస్తిపై రుణం వంటి వివిధ రుణ ఉత్పత్తులను సైతం బ్యాంక్ అందిస్తుంది. దాని బ్యాంకింగ్ అవుట్లెట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ బ్యాంకింగ్ సామర్థ్యాలు, ఏటిఎం నెట్వర్క్, బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ కస్టమర్ సర్వీస్ను అందిస్తుంది.

ఇది కాకుండా, బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్ (యుపిఐ), కాల్ సెంటర్ వంటి బహుళ ఛానెల్లను అందిస్తుంది.మైక్రో-బ్యాంకింగ్ లోన్లు (జెఎల్జి లోన్లు), ఎంఎస్ఎంఇ లోన్లు, హౌసింగ్ లోన్లు, ఇతర ఆస్తిపై రుణాలతో సహా సమాజంలోని ఇతర విభాగాలకు సేవలందిస్తున్నప్పుడు తక్కువ, సేవలందించని కస్టమర్ విభాగాలకు ఆర్థిక సేవలను అందించడం ఉత్కర్ష్ ఎస్ఎఫ్బిఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, టాబ్లెట్ ఆధారిత అప్లికేషన్ అసిస్టెడ్ మోడల్, "డిజి ఆన్-బోర్డింగ్" ద్వారా బ్రాంచ్ను సందర్శించాల్సిన అవసరం లేకుండానే బ్యాంక్ ఖాతా తెరవడానికి కస్టమర్లకు బ్యాంక్ సదుపాయాన్ని అందిస్తుంది.

# ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే ప్రజావేదిక





**పామర్రు అక్టోబర్ 28 మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే ప్రజా వేదిక కార్యక్రమమని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం అయన ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రజల సమస్యలను అధికారుల సమక్షంలో అప్పటికప్పుడే పరిష్కరించేందుకే ఈ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి సోమవారం నియోజకవర్గంలోని ఒక మండల కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా తోట్లవల్లూరు మండలం లో సోమవారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు కూడా తమ సమస్యలను అర్జీల రూపంలో అందించి పరిష్కారం చేయించుకోవాలని కోరారు. అధికారులు కూడా ప్రజా సమస్యలను తమ పరిధిలో సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మండలంలో ఇసుక క్వారీల వద్ద ట్రాక్టర్ల యజమానులు, ఎడ్లబండ్ల యజమానులకు నిత్యం ఘర్షణ వాతావరణం ఉంటోందని ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా ఆయన దీనిపై స్పందించారు. మరో రెండు రోజుల్లో దీనికి సంబంధించి పూర్తిస్థాయి వివరాలు రాష్ట్ర ప్రభుత్వం నుండి అందుతాయన్నారు. అప్పటివరకు ఇసుక అవసరమైన వారు మాత్రమే తమ సొంత వాహనాలు తెచ్చుకొని ఇసుక తీసుకెళ్లాలని సూచించారు. ఎటువంటి సీనరేజీ చెల్లించకుండా కేవలం లోడింగ్ చార్జీలను చెల్లించి ఇసుకను తీసుకు వెళ్ళవచ్చునన్నారు. లోడింగ్ చేసేందుకు స్వంత మనుషులు ఉంటే వారే లోడు చేసుకోవచ్చుని, లేకపోతే అక్కడ ఉన్న కూలీలకు నగదు చెల్లించి ఇసుక లోడు చేయించుకోవలసి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అవసరమున్న వారు మాత్రమే వినియోగించుకోవడం ద్వారా అధికారులకు కూడా సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొంతమంది ఇసుక ఉచితంగా ఇస్తున్నారు కదా అని ట్రాక్టర్లు తో తీసుకువెళ్లి అమ్ముకుంటున్నారని, ఈ విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి చర్యలకు ఎవరూ పాల్పడవద్దని, లేకుంటే అధికారులు నిర్వహించే దాడులతో తీవ్రంగా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి పలు అర్జీలు అందాయి. గృహ నిర్మాణం, విద్యుత్ లైన్లు, రోడ్లకు మరమ్మతులు వంటి సమస్యలను అర్జీల రూపంలో ప్రజలు ఎమ్మెల్యే కుమార్ రాజాకు అందించారు. వీటిపై స్పందించిన ఎమ్మెల్యే ఆయా శాఖల అధికారులతో చర్చించి వాటిని వెంటనే పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ఈ ప్రజా వేదిక కార్యక్రమంలో ఎండిఓ కె.ఎస్. రవికాంత్, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షణ అధికారి ఉదయ భాస్కర్, తహసిల్దార్ కుసుమకుమారి, ఎస్సై ఎం. అర్జున్ రావు లతో పాటు మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పులూరి గోపాలకృష్ణ, వల్లూరి రాంబాబు, మూడే శివ శంకర్ రావు, చింతపల్లి వెంకటేశ్వరరావు లతోపాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన 10 ఫిర్యాదులు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం ఉదయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను కమిషనర్ ధ్యానచంద్ర సూచన మేరకు అధికారులు నిర్వహించారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అధికారులు 10 ఫిర్యాదులు అందుకున్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు స్వీకరించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తామని ఫిర్యాదులు అందించిన ప్రజలతో అన్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అత్యధికంగా పట్టణ ప్రణాళిక విభాగం లో 6 అందుకున్నారు, ప్రజారోగ్యం 2, ఇంజనీరింగ్, రెవిన్యూ విభాగం లో 1 ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సుపరింటంగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్య



కుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, డీఎఫ్ఓ మాల్యాద్రి, ఎస్టేట్ ఆఫీసర్ టీ శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్ సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ (రాజా )అన్నారు. సోమవారం అవనిగడ్డ ఆరో వార్డులో ఉపాధి హామీ పథకం నిధులు రూ.11.40 లక్షలతో 195 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈఈ పగడాల సురేష్ బాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, టీడీపీ సీనియర్ నాయకులు పర్చూరి దుర్గాప్రసాద్, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి కమిటీ సభ్యురాలు బచ్చు కృష్ణకుమారి, గుడివాక రామాంజనేయులు, గాజుల పోతురాజు, బొప్పన పృథ్వి, అడపా వెంకటేశ్వరరావు, ఇంజినీరింగ్ సిబ్బంది మహేష్, వర్క్ ఇన్స్‌పెక్టర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

## జిల్లా అథ్లెటిక్స్ జట్టుకి మొవ్వ బాలికలు ఎంపిక



**మొవ్వ (అక్టోబర్ 28) మేజర్ న్యూస్:** ఉమ్మడి కృష్ణాజిల్లా స్కూల్ గర్ల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన జగ్గయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 17, 68వ జిల్లాస్థాయి బాలికల జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలో మండల కేంద్రమైన మొవ్వ పీఎం, ఎస్ఎంకె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు 1500 మీటర్ల పరుగు పోటీలలో చైతన్య లక్ష్మి ప్రథమ స్థానం సాధించగా, అన్నవరపు హాసిని ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి అథ్లెటిక్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి శివ కోటేశ్వరరావు తెలిపారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థినులకు సోమవారం పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి శివ కోటేశ్వరరావు, పిడి ఏ రామారావు, ఉపాధ్యాయులు జాకీ అహ్మద్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గురువింద పల్లి బాబురావు, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు. ఎంపికైన విద్యార్థులు నవంబర్ నెలలో శ్రీకాకుళం జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి బాలికల అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి శివ కోటేశ్వరరావు తెలిపారు.





## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 117 ఫిర్యాదులు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి.లు గౌతమి షాలి, ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, క్రైమ్ డి.సి.పి. తిరుమలేశ్వర రెడ్డి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 117 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 35, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 18, భూవివాదాలకు సంబంధించినవి 10, వివిధ మోసాలకు సంబంధించినవి 15, వేధింపులకు సంబంధించినవి 12, దొంగతనాలకు సంబంధించినవి 03, సైబర్ నేరాలకు సంబందించినవి 01, త్వరితగతిన పరిష్కరించాల్సిన కేసులు 02, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 21, మొత్తం 117 ఫిర్యాదులును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## మద్యం షాపు వద్దంటు మహిళలు నిరసన



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మద్యం షాపులను నివాస గృహాల మధ్య ఏర్పాటు చేయరాదంటూ అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని గంటసాల కు చెందిన మహిళలు జిల్లా కలెక్టరేట్ మీకోసం కార్యాలయం వద్ద నిరసన జిల్లా కలెక్టర్ మీకోసం కార్యాలయంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్కు నివాస గృహాల మధ్య షాపు ఏర్పాటు చేయరాదని అర్జీ అందించిన మహిళలు ఈ సందర్భంగా మహిళలు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం మద్యం షాపులను ఊరు బయట ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగలేదు. ఇప్పుడు దేవాలయాలకు ప్రార్థన మందిరాలకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సమీపంలో నివాస గృహాల మధ్య మద్యం షాపులను ఏర్పాటు చేస్తున్నారు. ఘంటసాల లో నివాస గృహాల మధ్య నిత్యం ప్రజల రాకపోక లతో రద్దీగా ఉండే రహదారిలో దేవాలయాలు ప్రార్థన మందిరాలు నివాస గృహాలకు సమీపంలో మద్యం షాపు ఏర్పాటు చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులకు రెవెన్యూ పోలీస్ అధికారులకు మాకు కలుగు ఇబ్బందులను అర్జీ రూపంలో తెలిపాం. కానీ ఎలాంటి స్పందన అధికారుల నుండి కనిపించట్లేదు,ఇప్పటికి రెండు వారాల నుండి మచిలీపట్నం కలెక్టరేట్ల మీకోసం లో అర్జీలు అధికారులకు అందిస్తున్నాం. కానీ మద్యం షాపుల నిర్వాహకులు వారి పని వారి చేసుకుంటూ షాప్ ఏర్పాటుకు చర్య తీసుకుంటున్నారు. అలాంటి పరిస్థితి ఏర్పడితే అందరం కలిసి ఐక్యంగా ఎదుర్కొంటాం ఉద్యమిస్తాం.

## ఆంధ్ర రత్న అవార్డు గ్రహీత డా నాగరాజుకు ఆత్మీయ సత్కారం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరుకి చెందిన తెలుగు పండితులు డాక్టర్ పెదగమళ్ళ నాగరాజు ఇటీవల ఆంధ్రరత్న అవార్డు అందుకున్నారు. సోమవారం వారు పనిచేస్తున్న పాఠశాల అయిన మండలంలోని గంగినేని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జీవి రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు నాగరాజు మాస్టరుకి శాలువా బొకే పూలదండలతో ఘన సత్కారం చేశారు ఉపాధ్యాయులు విద్యార్థులు నాగరాజు మాస్టారు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కష్ట పడి పనిచేసే వారికి అవార్డులు వెతుక్కుంటూ వస్తాయని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు ఇందిరా అమీర్ భాష సాంబశివరావు వెంకటే శ్వరరావు సునీత రేఖ కమల కుమారి జాన్ బాషా రమా రమాదేవి రూప విద్యార్థులు తదితరులు నాగరాజు పాఠశాల పేరెంట్స్ పలువురు మాస్టారుని అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



గన్నవరం, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ : గన్న వరం సెక్షన్ పరిధిలో 11కె.వి పురుషోత్తపట్నం ఫీడర్ లైన్ మెయింటి నెన్స్ వర్క్ నిమిత్తం ఈ రోజు ఉదయం 9 నుం చి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రక టనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు కొండపావులూరు, పురుషో త్తపట్నం, ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ విని యోగదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమల వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

**వ్యవసాయ వినియోగదారులకు విజ్ఞప్తి**

వ్యవసాయ వినియోగదారులకు ఉదయం 5.00 గంటల నుంచి 9.00 గంటల వరకు, మధ్యాహ్నం 1.00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు వ్యవసాయ కరెంటు ఇవ్వబడును.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగం పెంచాలి

### తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్



మచిలీపట్నం, మేజర్ న్యూస్ : సోమవారం మచిలీపట్నం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ కార్యనిర్వా హక కార్యదర్శి, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులు లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు, 15 డివిజన్ ఇంచార్జ్ హసీం బేగ్ కి సభ్యత్వాన్ని పునరుద్ధరింప చేయించి కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు చేతుల మీదుగా రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులు లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా కొనకళ్ల నారాయణరావు,లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ లు మాట్లాడుతూ కార్యదారులకు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగం పెంచాలని, రాష్ట్ర పార్టీ ఆదేశించిన టార్గెట్ ను మించే విధంగా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పనిచేయాలని, సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యదారులకు సభ్యత్వం ద్వారా వారికి జరిగే మేలులను కార్యకర్తలు నాయకులు వివరించి వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హసీం బేగ్ స్వయంగా రచించిన పాలిటిక్స్ అండ్ పవర్ అనే పుస్తకాన్ని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మసిముక్కు శ్రీనివాస్ యాదవ్, స్థానిక మచిలీపట్నం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్‌పై అవగాహన, ఓటర్ నమోదు ప్రారంభం



జి.కొండూరు మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో జరగబోవు ఎమ్మెల్సీ ఎలక్షన్ పై అవగాహన కల్పించి, ఓటు నమోదు చేసుకునే కార్యక్రమాన్ని సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం మైలవరం కార్యాలయం ఇన్చార్జి నాగ మల్లేశ్వర ఆధ్వర్యంలో కోపరేటివ్ బ్యాంక్ సెంట ర్ లో టెంటు ఏర్పాటు చేసి, ఎమ్మెల్సీ ఎలక్షన్ పై అవగాహన కల్పించి, ఓటు నమోదు చేసుకోవడానికి ఆరోవ తారీకు చివరి తేదీ కావడంతో విద్యావంతులందరూ తమ యొక్క ఓటింగ్ హక్కును ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగు యువత పాల్గొన్నారు.

# మహాభారతంలో శకుని పాత్ర పోషిస్తున్న విజయసాయిరెడ్డి



జి.కొండూరు మేజర్ న్యూస్ : మహాభారతం లో శకుని కౌరవుల వైపు వుంటూ ఆనాడు కౌరవ సామ్రాజ్యాన్ని పతనానికి ఎలాగ కుట్రలు చేసారో అలాగే ఈ రోజు విజయసాయి రెడ్డి జగన్ వైపు వుంటూ వైస్సార్సీపీ పార్టీ పతనానికి పన్నాగం పన్నుతున్నాడని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు. ఈ సోమవారం పార్టీ కార్యాలయంలో సమావేశం లో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ,నిన్న పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పై వైసీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, కొంత వైసీపీ నాయకులు అన్నపై కుట్రలా,అని ఆరోపణలు చేశారు. పూర్తిగా జగన్ దగ్గర మెప్పు కోసమే వారి ఆరోపణలు అని, ఇప్పటికియినా వై.యస్.షర్మిల రెడ్డి పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని బొర్రా కిరణ్ అన్నారు. విజయసాయి రెడ్డి, మీ స్థాయి ఏమిటో ఈ రాష్ట్రములో వున్న ప్రజలందరకు తెలుసు అని అన్నారు. మీరు (విజయసాయి రెడ్డి) ఆ పార్టీ లో శకుని పాత్ర పోషిస్తున్నారని కూడా ఈ రాష్ట్ర ప్రజలకు, మీ కార్యకర్తలకు తెలుసు అని కిరణ్ అన్నారు. శకుని కూడా మహాభారతం లో కౌరవుల వైపు వుంటూనే ఆ కౌరవ సామ్రా జ్యాన్ని సర్వ నాశనం చేయటం లో కీలక పాత్ర వహించారని అలాగే ఈ జగన్ పార్టీని కూడా సర్వనాశనం చేసేంతవరకు మీరు నిదురపోరని ఈ సందర్భంగా బొర్రా కిరణ్ గుర్తు చేసారు. తండ్రి మరణానికి కారణము కాం గ్రెస్ అని మీరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు,కానీ ఆనాడు జగన్ మోహన్ రెడ్డి రిలయెన్స్ యజమాని ముకేశ్ అంబానీ యే వైఎస్ మరణానికి కారణం అని వైస్సార్ పార్టీ కార్యకర్తలతో అంబానీ ఆస్తులపై దాడి చేయించారు. అప్పుడు మీకు తెలియదా,మీరు ఆ విధ్వంసం చూడలేదా, ఇప్పుడు మీకు, మీ నాయకులకు వైఎస్ మరణం గుర్తు వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఏ వైఎస్ మరణానికి కారణం అయితే 5సం.లు బీజేపీ తోక పార్టీగా ఉన్నారు గా,మీరు మా పార్టీపై చర్యలు ఎందుకని తీసుకోలేదని ప్రశ్నించారు.మీరు ఒక పెద్దల సభ లో వున్నారు,ఇలాగానే నా మాట్లాడేదని అన్నారు.ఆ తరువాత మీరు అధికారం లోకి రాగానే అంబానీకి రెడ్ తివాచివేసి జగన్ వారికీ ఘన స్వాగతము పలుకటమే కాకుండా మోడీ ఆజ్ఞ తో వారికీ రాజ్యసభ సభ్యులు గా అవకాశం కల్పించారు.ఈ తంతు అంత ప్రజలు కు తెలియదా అని విమ ర్శించారు. నిజముగా అన్నా చెల్లెలుకు మీరు మేలు చేసే వాళ్ళు అయితే ఇలా మీడియాలో, సోషల్ మీడియాలో ఒక ఆడపడుచు ఒక మహానాయకుడు కుమార్తె గురించి ఇలా మాట్లాడతారా అని అన్నారు. అన్న జైలుకు పోతే వైస్సార్సీపీ పార్టీని భుజాలపై ఎత్తుకొని షర్మిలా రెడ్డి పార్టీ అధికారం రావటానికి వేల కిలోమీటర్లు పైగా పాదయాత్ర చేసి అధికారం లోకి తీసుకు రాలేదా అని అన్నారు.తన కుటుంబాన్ని వదులుకొని పార్టీ శ్రేయస్సు కోసం అన్న కోసం పార్టీ కోసం పాదయాత్ర చేయడం తప్పా? ఇప్పుడు షర్మిలమ్మను విమర్శిస్తున్న నాయకులంతా అప్పుడు ఏమైపోయారని ఆమె అన్నారు.మీరు అనుభవించే అధికారం ఆమె పెట్టిన బిక్ష కాదా అని ప్రశ్నించారు. ఒక ఇంటి ఆడబిడ్డ ను కన్నీళ్లు పెట్టించడం ఒక మాజీ సీఎం గా,వైస్సార్ అభిమానులుగా మీకు మనస్సు ఎలా వచ్చింది అనిఅన్నారు. తన తండ్రి చిట్ట చివరి కోరిక రాహుల్ గాంధీ ని ప్రధాని ప్రధానమంత్రి చేయడం కోసం ఆమె కాంగ్రెస్ పా ర్టీ పగ్గాలు చేపట్టడం తప్పా?బీజేపీ కి వ్యతిరేకము ఐన తన తండ్రి కి ఎంతో ఇష్టమైనా రాజీవ్ ఇందిరా కుటుంబం కు అండగా ఉంటాం తప్పు అని అన్నా రు. ఇప్పటికి అయినా మా నాయకురాలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి గురించి మాట్లాడటం ఆపండి,లేదంటే ప్రతి రోజు రాష్ట్రం లో అన్ని జిల్లాలో రోజు మీ గురించి మీ జగన్ గురించి నిజాలే ప్రజలకు చెపు తాం అని అన్నారు.ప్రజలు మిమ్మలిని ప్రతిపక్ష పాత్ర కు కూడా అవకాశం ఇవ్వలేదు,కానీ మాకు అసెంబ్లీ లో సభ్యులు లేక పోయిన మా షర్మిలమ్మ ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజల వైపు ఉండి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని బొర్రా కిరణ్ అన్నారు.ఈ సమావేశం లో పీసీసీ మాజీ జనరల్ సెక్రెటరీ పోతురాజు ఏసుదాస్,అక్కల ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలి



విజయవాడ పశ్చిమ మేజర్ న్యూస్ : విజయవాడ పశ్చి మ నియోజకవర్గం 41,42 డివిజన్, భవానీపురంలో సోమవారం క్లస్టర్ ఇంచార్జీ యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా) సందర్శించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరి రాష్ట్ర ప్రగతిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని, చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం జాబ్ ఫస్ట్ లక్ష్యంతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని ప్రజలకు వివరించి, ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవడంతో పాటు టిడిపి సభ్యత్వంతో పార్టీ అందించే ప్రయోజనాలను యువతకు వివరించి పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వం నమోదు చేయాలని పార్టీ శ్రేణులకు అన్నా దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపి పశ్చిమ నియోజకవర్గం కోర్డినేటర్ శ్రవంతి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా




తిరుపూరు మేజర్ న్యూస్: మున్సిపల్ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీ యూ ఆధ్వర్యంలో సోమ వారం ధర్నా నిర్వహిం చారు. అనంతరం మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ జగదీష్ కు అర్జీ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బలగాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజారోగ్యం, పర్యావరణం, మున్సిపాలిటీ పరిశుభ్రత కోసం పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులతో పాటు పర్మినెంట్ సిబ్బంది, కోవిడ్ కార్మికులు, బదిలీ కార్మికులు, ఎన్.ఎం.ఆర్, క్లాప్ డ్రైవర్లు సేవలు చేస్తున్నాము. అయితే చట్టబద్ధమైన సౌకర్యాలు, సెలవులు, రక్షణ పరికరాలు, వాహనాల మరమ్మతులు, పనిముట్లు సకాలంలో ఇవ్వకపోవడం, యూనిఫాం, చెప్పులు, సబ్బులు, నూనెలు, టవల్స్ ఇవ్వడంలో జాప్యం చేయడం జరుగుతోందని ఆయన అన్నారు, పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల హెల్త్ అలవెన్స్ తక్షణమే ఇవ్వాలని గత ఏడు సంవత్సరాల నుండి అదనపు కార్మికుల పేరుతో పని చేస్తున్న కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం



పామర్రు అక్టోబర్ 28 మేజర్ న్యూస్ : దీర్ఘకాలంగా అనారోగ్యంగా బాధపడు తున్న వ్యక్తికి స్థానిక తెలుగుదేశం నాయకుల సౌజన్యంతో 5,000 రూపా యలు ఆర్థిక సహాయంగా పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా అందజేశారు. తోట్లవల్లూరు మండ లంలోని మండల పరిషత్ కార్యాల యం వద్ద సోమవారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో ఉయ్యూరు పండు అనే వ్యక్తి తనకు వైద్య సహాయం చేయించాలని కోరగా దీనిపై స్థానిక నాయ కులు స్పందించారు. గ్రామానికి చెందిన ఉప్పులూరి గోపాలకృష్ణ వెం టనే రూ.5వేల నగదును ఎమ్మెల్యే కుమార్ రాజు చేతుల మీదుగా బాధితుడు పండుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, మూడే శివశంకరరావు, వల్లూరి రాంబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 11 బాణసంచా విక్రయ దుకాణాలు



మొవ్వ (అక్టోబర్ 28) మేజర్ న్యూస్ : మండలంలో 11 బాణసంచా విక్రయ దుకాణాలకు అనుమతులు మంజూరు చేసినట్లు స్థానిక తహసీల్దార్ కే మస్తాన్ తెలిపారు. పెదపూడి- కూచిపూడి వర్తక సంఘం కళ్యాణ మం డపంలో నాలుగు బాణసంచా విక్రయ దుకాణాలు, నిడుములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నాలుగు దుకాణాలు, మొవ్వ, కాజా, కోసూరు గ్రామాల్లో ఒక్కొక్కటి చొప్పున అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. దుకాణాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసు కోవాలని జనావాస ప్రాంతాలకు దూరంగా దుకాణాలు ఏర్పాటు చేసు కోవాలని ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని దుకాణదారులకు అధికా రులు బృందం సూచించింది. సోమవారం బాణసంచా విక్రయ దుకాణాల స్థలాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే మస్తాన్, కూచిపూడి ఎస్సై ఎం సుబ్రహ్మణ్యం, మొవ్వ, పామర్రు అగ్నిమాపక అధికారులు కే వెంకటేశ్వరరావు, ఎం రాంబాబు ఆర్ ఐ ఏ విజయ దుర్గ, మండల సర్వేయర్ ఏ కిషోర్ ఆయా గ్రామాల వీఆర్వోలు బాణసంచా విక్రయ దుకాణదారులు పాల్గొన్నారు.

# బాలల చట్టాలను కట్టుదిట్టంగా చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది



**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ, అక్టోబర్ 28, మేజర్ న్యూస్:** పట్టణం లోని రైతుపేట ఓసి క్లబ్‌లో బాలల చట్టాలపై అవగాహన సదస్సు, సామర్థ్యం పెంపుదల కార్యక్రమంలో సోమవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నీ అంగన్వాడీ టీచర్లు అంగనవాడి సహాయక రాండ్లుకుసిడిపిఓ భాగ్య రేణుక ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నాకు ఇష్టమైన శాఖలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఒకటి. మహిళలే ముందుండి ఈ వ్యవస్థను నడిపిస్తారు. చాలా బలవర్ధకమైన పౌష్టికాహార నాణ్యమైన ఆహారాన్ని తల్లి,బిడ్డలకు అందిస్తారు. గత వైసిపి ప్రభుత్వం లో ధైర్యంగా రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు పోరాటాలు చేసిన వ్యవస్థ ఈ అంగన్వాడి వ్యవస్థ. నారా చంద్రబాబునాయుడు హయాం లోనే అంగన్వాడి కార్యకర్తలకు, సహాయకులకు వేతనాలు పెంచడం జరిగినది. నాణ్యమైన బాలామృ తాన్ని మరల రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత నారా చంద్రబాబునాయుడుకి దక్కుతుంది. అంగన్వాడీ వ్యవస్థ తయారుచేసే చిక్కీలు, పౌష్టికాహారాలు పిల్లల పెరుగుదలకు ఎంతగానో దోహదపడతాయి. నేటి బాలలే రేపటి పౌరులు వారి ఆహార స్థితిగతులు బాగుంటేనే వారి యొక్క మానసిక స్థితి, ఉల్లాసం అన్ని బాగుంటాయి. బాల్య వివాహాలు ఎక్కడికక్కడ నిరోధించి అరికట్టే ఏకైక వ్యవస్థ అంగన్వాడీ వ్యవస్థ. చిన్నపిల్లలను వారి తల్లిదండ్రులను వివేకవంతులను చేసి బాల్యవివాహాలను అరికట్టాలి. అంగన్వాడి వ్యవస్థ ఒక మాటలో చెప్పాలంటే చాలా బలవర్ధకమైన వ్యవస్థ. మీకు ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా నా కార్యాలయానికి వచ్చి నాతో మాట్లాడి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చని ఈ సందర్భంగా సౌమ్య తెలియజేశారు. చివరిగా అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు సిడిపిఓ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ని శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేశారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిడిపిఓ కృష్ణకుమారి సూపర్వైజర్లు కరుణ వెంకట రావమ్మ,తారాబి, ప్రభావతి కరీమా, శ్రీలత,శ్రీదేవి ఈషారత్. అంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి సహాయకరాండ్లు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించండి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఘంటసాల మండలం తెలుగు రావు పాలెం మా గ్రామంలో గత ప్రభుత్వం ఇండ్ల స్థలాల కొరకు మా గ్రామము పక్కనే ఉన్న శ్రీకాకుళం గ్రామంలో పొలము కొనుగోలు చేసి ఇండ్ల స్థలాలు ఇచ్చినాక దానిలో ఇల్లు కట్టుకొనుటకు మా గ్రామస్తులు వెళ్లేసరికి కోర్టు నుంచి స్టేట్ తెచ్చి ఉన్నారు. కానీ 2018లో కోర్టు వివాదములో ఉన్న పొలమును నిబంధనలకు విరుద్ధముగా కొనుగోలు చేసి ప్రభుత్వం తరపున భూ యజమానికి డబ్బులు కూడా చెల్లించారు. ఇదే విషయం గురించి మా గ్రామ విఆర్ ఓని, ఎమ్మార్వో ని, ఆర్డీవో ని, జాయింట్ కలెక్టర్ ని, కలెక్టర్ని గత ప్రభుత్వం ఇంచార్జి మంత్రులకి ఈ సమస్యపై వివరించాను. కోర్టు పరిధిలో ఉందని కాలయాపన చేసి ఉన్నారు. కానీ ఇప్పుడు 09-08-2024వ తేదిన ఫిర్యాదు దారులకు అనుకూలంగా కోర్టు జడ్జిమెంట్ ఇచ్చినది. మా గ్రామ రెవెన్యూ పరిధిదాటి శ్రీకాకుళం గ్రామ రెవిన్యూ పరిధిలో వివాదములో ఉన్న భూమిని కొనుగోలు చేసి ఉన్నారు. దీనివలన మా గ్రామస్తులు నష్టపోయి ఇబ్బందులు పడుతున్నారు. పూర్వం ఇందిరా గాంధీ హయంలో మా గ్రామంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఉన్నారు. దానివలన ఒకే ఇంటిలో రెండు నుంచి మూడు కుటుంబములు ఉండి కాపురం చేయుచున్నారు. కావున మా గ్రామస్తుల యొక్క సమస్యను అర్థం చేసుకుని భూ యజమానికి చెల్లించిన డబ్బును తిరిగి భూయజమాని దగ్గర నుండి రీ-పేమెంట్ చేసి కొత్తగా ఇండ్ల స్థలాలను మంజూరు చేయవలసినదిగా తమ ఘనతను గుర్చి మిక్కిలి వినయంతో ప్రార్థించుచున్నాము.





## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తులను కట్టడి చేసిన కృష్ణా జిల్లా పోలీసులు

**వేర్వేరు కేసులలో 47 లక్షల విలువైన 40 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా పరిధిలో జరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగతనాలను నివారించటంలో ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాలపై బందరు డిఎస్పి ఎండి అబ్దుల్ సుభాన్ నేతృత్వంలో బందరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ఏసుబాబు ఆధ్వర్యంలో బందరు తాలూకా ఎస్ఐ కె. నాగరాజు, వారి సిబ్బంది కలిసి రుద్రవరం గ్రామ శివారులో గల బస్ షెల్టర్ వద్ద, పెడన రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పెడన ఎస్సై జి. సత్యనారాయణ, వారి సిబ్బంది కలిసి నందమూరు గ్రామ శివారు ప్రాంతంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వాహన తనిఖీలు నిర్వహిస్తూ వేరు వేరు కేసులలో ఐదుగురు అంతర్ జిల్లా దొంగలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు రూ.47,00,000/- లు విలువగల 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం అంతర్ జిల్లాల ద్విచక్ర వాహనాల దొంగల ఆటలకు చెక్ పెట్టి భారీగా ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకోవడంలో కృషిచేసిన బందరు సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులను అందజేయడం జరిగింది.

## అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే సహించేదే లేదు



**జగ్గయ్యపేట, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ :** పట్టణంలో స్థానిక స్టేషన్లో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వెంకటేశ్వరరావు పాత్రికేయులతో సమావేశం ఏర్పాటు చేయండి జరిగింది. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ వారి ఉత్తర్వులు మేరకు మహిళా పోలీసులందరూ మీ సచివాలయం పరిధిలో ఇసుక డంపింగ్, జెసిబి లిఫ్టు పనులు, సైబర్ క్రైమ్ సంఘటనలు, బెల్టు షాపులు నిర్వహణ,తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అక్రమ మద్యం సరఫరా, అసాంఘిక కార్యక్రమాలు, మహిళలపై జరిగే అన్ని రకముల నేరాలు, మహిళలపై ఈవి టీజింగ్, మహిళలను బహిరంగ ప్రదేశాల్లో అసభ్యంగా వేధించడం, గంజాయి వినియోగం లేదా విక్రయం సామాజికంగా చట్ట విరుద్ధ కార్యకలాపాలలో, పాల్గొనే వ్యక్తులను, ఆరుబయట మద్యం సేవించడం, అనధికార ఫైర్ కాకర్ విక్రయం, నిల్వ చేయు వారి వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని,మీ పరిధిలో మీరు కాకుండా వేరే ఒకరి ద్వారా స్పెషల్ పార్టీ టాస్క్ ఫోర్స్ వారి ద్వారా సమాచారం తెలుసుకున్న ఎడల కమిషనర్ వారు తీసుకునే చర్యలకు ఏ సచివాలయం పరిధిలో జరుగుతుందో వారు బాధ్యులవుతారన్నారు. ప్రతి ఒక్క మహిళ పోలీస్ పై విషయాల అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ సంబంధిత పోలీసు వారికి అందించగలరు లేనిచో వారిపై క్రమశిక్షణ తీసుకోబడతాయని కమిషనర్ వారి తరపున తెలియజేయడమైనది జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. పాత్రికేయులు కూడా తమరికి తెలిసిన సమాచారాన్ని మాకు తెలియజేయవలసిందిగా మీరు మేము అందరం కలిసి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చేద్దాం అని అన్నారు. ఒకవేళ ఎవరైనా అలా చట్ట విరుద్ధంగా నిర్వహిస్తే వారిపై ఉక్కు పాదం మోపుదాం అని అన్నారు.



## టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**నందిగామ, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ :** టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జుజ్జూరులో విశేష స్పందన లభించింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం జుజ్జూరు లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యకర్తల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ లక్ష్యమన్నారు. అందుకు వారు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. టీడీపీ బీమా సభ్యత్వ నమోదు కార్యకర్తల జీవితానికి భరోసా అని తెలిపారు. వంద రూపాయలు చెల్లించిన సభ్యత్వం తీసుకోవాలన్నారు. సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తిసుందన్నారు. విద్య, ఉపాధి కోసం పార్టీ సహాయాన్ని అందిస్తుందన్నారు. ప్రతీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు, నియోజకవర్గ ముఖ్య నేతలు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయించాలన్నారు. టీడీపీ అభిమానులు, మద్దతు దారులు సభ్యత్వ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## జీవన ఎరువుల విధానం తయారీ వినియోగంపై శిక్షణ



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులకు సమగ్ర పోషక యాజమాన్యం పై సర్టిఫికెట్ కోర్సు ఆరవ రోజులో భాగంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం, గుంటూరు వ్యవసాయ పరిశోధనా స్థానం, అమరావతి ని సందర్శించారు. ఈ సందర్శన లో భాగంగా భూసార పరీక్షా విధానం, ఆవశ్యకత, భూసార పరీక్షా ఫలిత ఆధారిత ఎరువుల యాజమాన్యం, సమస్యాత్మక భూముల యాజమాన్యం తదితర అంశాలను మృతిక విభాగ శాస్త్రవేత్త డా. సుజనీ రావు వివరించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం యొక్క సహ పరిశోధనా సంచాలకులు, డా. దుర్గా ప్రసాద్ విజ్ఞాన యాత్రకు విచ్చేసిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అమరావతి పరిశోధనా స్థానంలో జీవన ఎరువుల రకాలు, వాటి తయారీ విధానం, వినియోగం, వాటి ఉపయోగాలు తదితర అంశాలను గురించి డా. రవీంద్ర రెడ్డి క్షుణ్ణంగా వివరించారు. ఈ యాత్రలో పాల్గొనడం ద్వారా అభ్యర్థులు మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకున్నారని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డా. డి. సుధా రాణి ఈ కోర్సు ఇంచార్జి అయిన డా. కె. రేవతి, సస్య రక్షణ శాస్త్రవేత్త తెలిపారు.

## మర్రివాడలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహణ



**పామర్రు అక్టోబర్ 28 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం మర్రివాడ గ్రామంలో మండల వ్యవసాయ శాఖ, జిల్లా రిసోర్స్ సెంటర్ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డి ఆర్ సి డి డి ఎ జ్యోతిర్మణి గ రైతులకు ప్రస్తుత దశలో వరి పైరులో మానుగాయ తెగులునకు తీసుకోవలసిన నివారణ చర్యల గురించి వివరించారు. అలాగే తదుపరి పంటగా వేసుకునే అపరాలు మినుము లేదా పెసరలను తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకుని జల్లుకోవాలని తద్వారా చీడపీడల బారి నుంచి రక్షించుకోవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఎస్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ వచ్చేనెల నుంచి రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొదలవుతుందని రైతులకు తెలియజేశారు. రైతులు తమకు దగ్గరలోని అందుబాటులో ఉన్న మిల్లులకు ధాన్యం తోలుకునే విధంగా విధానంలో మార్పులు చేశారని వివరించారు. జిపిఎస్ పరికరం ఏర్పాటుచేసిన వాహనాల ద్వారా మాత్రమే ధాన్యం మిల్లులకు వెళుతుందని అన్నారు. రైతులు దిగుబడి అధికంగా వస్తుందని ధాన్యం కొనుగోలులో ప్రస్తుతం 75 సంచులు 40 కేజీ ల వి పరిమితి గా వున్నాయని వాటిని కొంచెం పెంచవల్సిందిగా కోరారు. కార్యక్రమంలో డిఆర్సి ఏవో పద్మజ, గోపువానిపాలెం గ్రామ సర్పంచ్ యార్లగడ్డ భూషయ్య, రైతులు యార్లగడ్డ రాజేంద్రప్రసాద్, కంఠంనేని రవిశంకర్, గ్రామ వ్యవసాయ నాయకులు కొడాలి రుక్మిణి తదితర రైతులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయ పోలీస్ మైదానంలో ఓపెన్ హౌస్







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులతో కలిసి రిబ్బన్ కత్తిరించి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ప్రారంభించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఇతర పోలీసు అధికారులు, పట్టణంలోని పలు విద్యా సంస్థలలోని విద్యార్థులు హాజరయ్యారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయ పోలీస్ మైదానంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు హాజరై, ఇంచార్జ్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ బి. సత్యనారాయణ, విద్యార్థులతో కలిసి రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమానికి మచిలీపట్నం పట్టణ పరిధిలోని వివిధ పాఠశాలల, కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రదర్శనకు ఉంచిన ఆయుధాలను తిలకించారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్దులకు ముందుగా జాగిలాలు ప్రదర్శన చిన్నారులను ఎంతగానో అలరించింది. చోరీలు, హత్యలు జరిగినప్పుడు నేరగాళ్లను ఏవిధంగా వాసన పసిగట్టి గుర్తిస్తాయి వివరించగా, చిన్నారులు జాగిలాలు చేసిన కరచాలనం ఎంతగానో ఆనందింప చేశాయి.వీఐపీ, వి వీఐపీ, సభలు, సమావేశాలు నిర్వహణ సమయంలో (బాంబ్ డిస్పోసల్) టీమ్ భద్రత ఏవిధంగా కల్పించేది వివరించారు.దొంగతనం, హత్య, తదితర నేరాల్లో నేరస్తులను చేదించడంలో వేలిముద్రలు, నేరస్థలంలో వదిలిన ఆధారాలు నేర చేదనకు ఎలా ఉపయోగ పడతాయో వివరించారు.కృష్ణా జిల్లా పోలీసు శాఖ అంతా కూడా అధికారి నుండి అధికారికి, అధికారి నుండి సిబ్బందికి మాన్ ప్యాక్ ద్వారా సమాచారం ఏవిధంగా మార్పిడి అయ్యేది వివరిస్తూ, చిన్నారులకు, పట్టణ వాసులకు మ్యాన్ ప్యాక్‌తో మాట్లాడించారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్దులకు పోలీసులు శాంతిభద్రతలు కాపాడటానికి, సంఘ విద్రోహ శక్తులను నిరోధించడానికి వినియోగించే అత్యాదునిక ఆయుధాలు, ఏకే-47, మెషిన్ గన్లు, రివాల్వర్లు, పిస్టల్ లు, గ్రేనేడ్లు, టియర్ గ్యాస్ షెల్, వైర్ లెస్ సెట్, డిహెచ్ఎండి, హెచ్ హెచ్ఎండి, బాంబు డిస్పోజల్ సిబ్బంది వినియోగించే పరికరాలు, బాడీ వార్న్ కెమెరాలు, నేరం జరిగినప్పుడు క్లూస్ టీం ఏ విధంగా ఆధారాలు సేకరించేది, వారి దర్యాప్తులో ఉపయోగించే పరికరాలు, వైట్ కాలర్, లోన్ యాప్, ఓటిపి వంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఐటి వింగ్ సిబ్బంది ప్రదర్శించిన పోస్టర్లు, డాగ్ స్క్వాడ్ వారు వినియోగించే పరికరాలు, పోలీసు జాగిలాలు, ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రించదానికి వినియోగించే స్టాపర్స్, బ్రీత్ ఎనలైజర్స్, సమాచారం కోసం ఉపయోగించే మ్యాన్ ప్యాక్స్ మొదలగు వాటి పని తీరు గురించి విద్యార్థిని, విద్యార్దులకు వివరించడం జరిగింది.అనంతరం ఎస్పీ స్వయంగా వివిధ రకాల ఆయుధాల పనితీరు ఏ విధంగా ఉండేది, వాటిని ఎలా హ్యాండిల్ చేయాలి, మొదలైన విషయాలను విద్యార్థులకు వివరించి ఏదైనా అసాంఘిక శక్తులు, సంఘవిద్రోహ శక్తులు ఒక చోట మాబ్ గా చేరి అల్లర్లకు పాల్పడినపుడు వారిని నివారించుటకు మల్టీ లాంచర్ వేపన్ ద్వారా రబ్బర్ బుల్లెట్ ఫైర్ చేసి వారిని ఎలా చెదరగొడతామో తెలుపుతూ గాలిలోకి ఫైర్ చేసి చూపించారు. వారు ఆద్యంతం ఆసక్తితో మరిన్ని ప్రశ్నలు అడిగి వాటి గురించి అదనపు సమాచారం.తెలుసుకున్నారు.విద్యార్థిని, విద్యార్దులు వాటి పని తీరు ఎంతో ఆసక్తిగా తెలుసుకొని, ఆనందం వ్యక్తం చేసారు. ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు ఎస్పీ స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణ, ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ శాఖ యొక్క విధి నిర్వహణ, వారు విధుల్లో ఉపయోగించే ఆయుధాలు, ఇతర పరికరాలు గూర్చి ప్రజలకు తెలుసుకోవాలని ఉచ్చుకత ఉంటుందని, అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అన్ని రకాల ఆయుధాలు వాటి యొక్క పనితీరును ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా ప్రదర్శించడం జరుగుతుందని వీటిని విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంగా విని యోగించుకుంటున్నారని తెలిపారు. పోలీసులు వారి యొక్క విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల వాహనాలు, అన్నింటిని పరిశీలించారు.







# సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో సిటీ ఆర్మ్ డ్ రిజర్వ్ గ్రౌండ్లో సోమవారం అను గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ వారి ద్వారా ఉచిత వైద్య శిబిరం, న్యూ సిటీ బ్లడ్ బ్యాంక్ వారి ద్వారా రక్తదాన శిబిరం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం వారోత్సవాలలో భాగంగా ది.21.10. 2024వ తేదీ నుండి ది.31.10.2024వ తేదీ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యం లో పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఈ నేపధ్యంలో ఈ రోజు అను గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ వారి సహకారంతో పోలీస్ కుటుంభాల వారికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఉచిత వైద్య శిభిరంలో నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో 1) రుమటాలజీ 2) ఆర్థోపెడిక్ 3) గైనకాలజీ 4) జనరల్ మెడిసిన్ 5) న్యూమరాలజీ 6) కార్డియాలజీ 7) రోగ నిర్ధారణ పరీక్షలు 8) పీడియాట్రిక్స్ డాక్టర్ల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, బి.పి, బ్లడ్ షుగర్ టెస్ట్, ఈ.సి.జి, డెంటల్, కంటి, 2డీ ఈకో వంటి వైద్య పరీక్షలు, వాటికి సంబందించిన సలహాలు, సూచనలతో పాటు తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది అవగహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. అంతేకాకుండా పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం వారోత్సవాలలో భాగంగా ఏ.ఆర్.,సివిల్,, ట్రాఫిక్ సిబ్బంది అందరూ రక్తదాన శిబి రం కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయడం జరుగుతుంది. వైద్య పరీక్షలు అను గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ వారికి, న్యూ సిటీ బ్లడ్ బ్యాంక్ వారికి, కొత్త ప్రభుత్వ ఆసుపత్రి వారికీ, రక్తదానం చేయడానికి వచ్చిన సిబ్బందికి అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నేపధ్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటుకు కృషి చేసిన నగర పోలీస్ కమీషనర్ కి, డాక్టర్లకు, పోలీస్ అధికారులకు అందరికి పోలీసు కుటుంబాల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమా నికి నగర పోలీస్ కమీషనర్ తోపాటు డి.సి.పి.లు గౌతమి షాలి, తిరుమలేశ్వర రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, సి.ఎస్.డబ్ల్యూ. డి.సి.పి.లు ఏ.బి.టి.ఎస్. ఉదయ రాణి, ఎస్.వి.డి.ప్రసాద్, అను హాస్పిటల్స్ డైరెక్టర్ శ్రీదేవి, ఇతర డాక్టర్స్, ఏ.డి.సి.పి.లు ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ.లు, ఆర్.ఎస్.ఐలు, సిబ్బంది, వివిధ పాఠశాలల, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం సోమవారం ప్రిన్సిపాల్ రేఖ రాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ 1969 ఏర్పాటు చేసి ఎంతో ఘన చరిత్ర కలిగిన మన కళాశాలలో గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థులు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతంలో ప్రథమ స్థానంలో నిలు స్తున్నారని, ఈ సంవత్సరం కూడా విద్యార్థులు అదే పరంపర కొనసాగిస్తూ ముందు కెళ్లేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కళాశాల విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అందుకు విద్యార్థులకు కృషి కూడా ఎంతో అవసరం అన్నారు విద్యార్థులకు విద్యార్థులకు సబ్జెక్టు వారీగా బోధించే అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధ్యాపకులు విద్యార్థుల ప్రోగ్రెసివును వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్వి నరసింహారావు, ఏ శ్రీనివాసరావు, ఎస్ దిలీప్, బి కృష్ణారావు, కే నాగరాజు, సురేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999